హైదరాబాద్ వార్త



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతలు అమలుకు జీవో జారీ చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక అసెంబ్లీ ముట్టడికి ఏడు సంఘాలు ప్రయత్నించినట్లు సమాచారం.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ఫిషరీస్ విభాగం చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. తెలంగాణ మత్స్యకారులకు కెసిఆర్ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చేపల టెండర్లను ఏపీ కాంట్రాక్టర్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కార్మికులు నిరసనలు తెలిపారు. దీంతో ఎక్కడికక్కడ ఆందోళన కారులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు.

నగరంలో హై టెన్షన్

అసెంబ్లీ టూ ప్రగతిభవన్ రోడ్డు మూసివేత

అసెంబ్లీ ముట్టడికి ఏడు సంఘాల ఆందోళనలు

గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్

ఎక్కడి వాహనాలు అక్కడే

ట్రాఫిక్ జామ్‌లో చిక్కి ఇబ్బందిపడ్డ నగరవాసులు

హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త : 'ఛలో హైదరాబాద్.. అసెంబ్లీ ముట్టడి' పేరుతో చేపట్టిన ఆందోళనలతో నగరం ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంది. సర్వవ్యవస్థలు పనిచేసే సమయంలో హైదరా బాద్ నగరం వాహనాల రొదతో మారుమోగింది. శాసనసభ సమావేశాల చివరిరోజు కావడం వల్ల కొన్ని సంఘాలు నిరసన తెలిపే క్రమంలో ట్రాఫిక్ స్తంభించడం, ఆ ప్రభావం నగరం మొత్తం వ్యాపించడం వల్ల సామాన్యుడు సతమతమయ్యాడు. అధికార వ్యవస్థ ఈ ఇబ్బందుల్ని సకాలంలో పరిష్కరించలేకపోయింది. మంగళవారం ఉదయం అసెంబ్లీ ప్రారంభం కాగానే ఒక్కో రూట్‌లో ఒక్కొక్కరు ఆందోళనలు చేయడంతో ట్రాఫిక్ కష్టాలు చోటుచేసుకున్నాయి. అసలే ఉదయం సమయంలో ట్రాఫిక్ సమస్య సర్వసాధారణం కాగా, ఏకంగా అసెంబ్లీ ముట్టడికి ఏడు సంఘాల ఆందోళ నలు.. ఉద్రిక్తతలతో నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఎక్కడి వాహనాలు అక్కడే గంటల కొద్ది నిలిచిపోయాయి. అందులో అత్యవసరంగా వెళ్లే అంబు లెన్స్‌లు ఉండడం గమనార్హం. ఇందిరాపార్కు, ట్యాంక్ బండ్, బషీర్‌బాగ్ చౌరస్తా, హిమా యత్‌నగర్, నారాయణ గూడ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్, నాంపల్లి, తెలుగు యూనివర్సిటీ, ఖైరతా బాద్, లక్డీకాపూల్, పంజాగుట్ట ప్రాంతాలన్నీ ఆందోళన కారుల ధర్నాలు, ఆందోళనలతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్థంభించి పోయింది. ఉదయం 10 గంటలకు అసెంబ్లీ సమావేశాలు అలా ప్రారంభం కాగానే ఆందోళనకారులు ఒక్కసారిగా అసెంబ్లీ ప్రాంగణాల వైపునకు దూసుకుని వచ్చారు.దీంతో నగరంలో గంటల కొద్ది తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.

అసెంబ్లీ ముట్టడికి సంఘాల ఆందోళనలు..ఉద్రిక్తత

అసెంబ్లీ ముట్టడికి పలు సంఘాలు యత్నించాయి. పరి స్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆందోళనకారులను పోలీ సులు చెదరగొట్టారు. కాంగ్రెస్ మత్స్యకార విభాగం, వీఆర్ఏ, ఉపాధ్యాయ సంఘాలు, రెడ్డి సంఘం నేతలు విడతల వారీగా అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. అసెంబ్లీ నుంచి ప్రగతిభవన్ రోడ్డును పోలీసులు మూసివేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. అక్కడున్న వ్యా పార సముదాయాలను సైతం పోలీసులు మూసివేయిం చారు. సిఎం కెసిఆర్ కాన్వాయ్‌ను అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇందిరాపార్కు నుంచి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన వీఆర్ఏలను పోలీసులు అడ్డుకున్నారు. పే స్కేల్ పెంచుతామంటూ గతంలో ఇచ్చిన హామీని సిఎం కెసిఆర్ నెరవేర్చాలని వీఆర్ఏలు డిమాండ్ చేస్తూ అసెంబ్లీ వైపు బయల్దేరగా ట్యాంక్‌బండ్, రవీంద్రభారతి, తెలుగుతల్లి ఫైఓవర్ పరిసరాల్లో పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. అనంతరం ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. చేశారు. దీంతో పోలీసులు, వీఆర్ఏల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు, వీఆర్ఏలపై లాఠీ చార్జ్ చేశారు. రూ.2వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పా టు చేయాలంటూ ఆ సంఘం ప్రతినిధులు పెద్దఎత్తున అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. పరిస్థితి ఉద్రిక్తంగా మార డంతో ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు.

లాటరీ గెలిచారంటే నమ్మొద్దు..

ఫోన్ చేసి మీకు ఫలానా లాటరీలో కోట్లు వచ్చి పడ్డాయి. ప్రాసెసింగ్ ఫీ,కస్టమ్ తదితర వాటికి కొంత డబ్బు పంపిం చాలని చెబితే..ఖచ్చితంగా మోసం అని గుర్తించండి. వారు దశలవారిగా మీ నుంచి డబ్బును వసూలు చేస్తారు. ముందుగా మీదేశంలో లాటరీ టికెట్‌లు కొనే అనుమతి ఉందా.అసలు లాటరీ టికెట్ మీరు కొన్నారా లేదా అని నిర్ధారించుకోండి. మీరు అసలు టికెట్ కొన్నా ఎవరు మీకు గిఫ్ట్ ఎవరు ఇవ్వరని గుర్తుంచు కోండి. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీబ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచార వంటి విషయాలను అడిగినప్పుడు ముందుగా అడిగేవారి రెసిడెన్సి యల్స్, పూర్వాపరాలు చూడండి. అసలు మీకు ఎవరు.?ఎందుకు ఫోన్ చేశారు ?. నాఫోన్ నంబర్ మీకు ఎవరిచ్చారు అని ప్రశ్నలు అడగండి వారిచ్చిన సమాధా నాలు సంతృప్తిగా లేకున్నా, వారితడబడ్డా వారికాల్ డిస్కనెక్ట్ చేయడం మంచింది.

తక్కువ పెట్టుబడి.. రెండింతల లాభం

- **రోజుకు వేలల్లో సంపాదించొచ్చు అంటూ బురిడీ**
- **అమాయకుల నుంచి లక్షల్లో దండుకుంటున్న కేటుగాళ్లు**
- **అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త: ఫలానా కంపెనీలో పెట్టుబడులు పెడితే రెండింతలు ఇస్తాం. ఫలానా షేర్లు కొంటే పదిరెట్ల లాభం వంటి ఆకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఈజీ మనీకి అర్రులు చాచవద్దు. ఏదేని సంస్థలో పెట్టుబడి పెట్టాలనున్నప్పుడు లేదా షేర్లు కొనుగోలులో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఆకంపెనీ నిజంగా ఉందా. సదరు ప్రకటన ఎవరి చ్చారు. షేర్ మార్కెట్‌లో పెట్టబడులు రిస్క్‌తో కూడుకున్నవి కావున ఎవరూ మీకు ఊరిక లాభా లు ఇవ్వరని గ్రహించాలి. ప్రముఖ కంపెనీలలో ఫ్రాంచైజీలలో పెట్టుబడులని ఫోన్‌లు చేసి ఊరించి ముందుగా తమ ఖాతాలలో అందినంత డబ్బులు వేసుకుంటారు.ఆతర్వాత ఫోన్ ఆతర్వా త ఫోన్ చేసినా సమాధానం కరువవుతుంది. సెల్ టవర్ల ఏర్పాటు తక్కువ వడ్డీలోన్‌లు ఇప్పిం చడం, ప్రభుత్వ ఉద్యోగాలంటూ ఇలా దొరికి పోతే.. అలా మోసాలు చేస్తారు.మోసగాళ్లు ఫోన్, ఎస్ఎంస్ లేదా ఈమెయిల్ ద్వారా ము ందుగా బాధితుడిని అప్రోచ్ అవుతారు. వెంటనే వారి ఎత్తును పసిగడితే మోసపోకుండా ఉండవచ్చు.

స్కీమ్‌లో చేరిపిస్తే కమీషన్ ఇస్తాం.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో మోసాలకు పాల్పడుతుంటారు. మీతరపున తాము షేర్‌లను కొని ఎక్కువ లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించి మోసం చేస్తారు. అమెరికాకు చెందిన ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెడితే ప్రతిరోజూ డాలర్లతోపాటు ఏడాది తరువాత పెట్టిన పెట్టు బడి రెండింతలు వస్తుందని అమాయకుల ను ముంచుతారు. రెండేళ్ల క్రితం గ్రీన్‌గోల్డ్ బయోటెక్ పేరుతో కంపెనీ ప్రారంభిం చారు. పల్లీలనుంచి నూనెతీసి కంపెనీకి ఇవ్వాలి. నూనెతోపాటు పిప్పి కూడా కొనుగోలు చేస్తామని ప్రకటనలు ఇచ్చారు. కిలో నూనెకి రూ.10,పిప్పికి మరో 50ఇస్తాం అని చెప్పారు. సగానికి సగం లాభం ఉంటుందని నమ్మించారు. లక్షపెట్టుబడితో ఏడాదిలో రెడు లక్షలు రూపా యలు సంపాదించొచ్చునని ఆశపెట్టారు. అంతే కాదు స్కీమ్‌లో మరొకరికి చేర్పిస్తు 20వేలు కమీషన్ ఇస్తామని కూడా ఆఫర్ చేశారు. దీన్ని నమ్మిన ప్రజలు భారీఎత్తున పెట్టు బడులు పెట్టారు. కష్టమర్లను నమ్మించడానికి బాండ్ పేపర్లపై అగ్రిమెంట్ కూడా రాసిఇచ్చారు. తమ కంపెనీ బంగారంలో పెట్టుబడులు పెండితే రెట్టింపు లాభాలంటూ డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన సంస్థలు ఉన్నాయి.

అక్టోబర్ 9న గ్లోబల్ గ్రేస్ కేన్సర్ రన్

హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త: అక్టోబర్ 9న జరిగే "గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ " పోస్టర్‌ను మంగళవారం ప్రముఖ సుప్రసిద్ధ హస్యనటుడు అలీ ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లో జరిగిన ఈకార్యక్రమానికి ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ నరసమ్మ, సినీసంగీత దర్శకులు ఆర్పీపట్నాయక్, నటుడు విశ్వజిత్, రన్ సిఈఓ డాక్టర్ చిన్నబాబు సుంకనవల్లి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా అలీ మాట్లాడుతూ వైద్యులు రోగులకు చికిత్స చేయడంలో బిజీగా ఉన్నారని ,వారికి బిజి షెడ్యూల్ ఉన్నప్పటికీ వారు సమాజం గురించి ఆలోచించడానికి తిరిగి సహకరించడానికి సమయాన్ని వెచ్చిస్తుండటం అభినందనీయమన్నారు. ఒకవ్యక్తిని కేన్సర్ నుంచి కాపాడినా ఆది అతని మొత్తం కుటుంబాన్ని కాపాడినంత మేలు చేస్తుందన్నారు.కాగా ఈకార్యక్రమం "రన్ ది ది ఎక్స్‌ట్రా మైల్ టు గిఫ్ట్ స్మయిల్ "అనే నినాదంతో కొనసాగుతుంది. రన్‌లో వేలాదిగా యువత విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

పోస్టర్, టీషర్ట్ ఆవిష్కరిస్తున్న అలీ, విశ్వజిత్, ఆర్పీపట్నాయక్

అగ్నిప్రమాదం జరిగిన సికింద్రాబాద్ రుబీ మోటర్స్ వద్ద గుమీకూడిన జనం, (ఇన్‌సెట్‌లో) దగ్ధమైన ద్విచక్రవాహనాలు

సంఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ఘోర అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడ్డ వారికి 50 వేల రూపాయలు ఇస్తున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్‌లో సోమవారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 8 మంది మృతి చెందారని, 15 మంది తీవ్రగాయా లపాలైనట్లు సమాచారం తెలియడంతో మంగళవారం ఉదయం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, అగ్ని మాపక, జిహెచ్ఎంసి, పోలీసు, ట్రాఫిక్, రెవెన్యూ శాఖలు చెందిన ఉన్నతాధికారులతో పాటు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, మేలక సారంగపాని, బండపల్లి సతీష్ గౌడ్, నాయుడు ప్రకాశ్, కొంతం నరేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు ఆకుల హరి కిష్ణ, పిట్ల నాగేశ్, కాశిరెడ్డి, దాసరి కర్ణకుమార్, జయరాజ్, వైఎస్ ఆర్ సీపీ నాయకులు శిల్పా చారి, కంటోన్మెంట్ కో-అర్డినేటర్ మట్ట రవికుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘటన స్థలాన్ని సందర్శించిన హెచ్ఆర్‌సీ కమిషన్ చైర్మన్ చంద్రయ్య

సికింద్రాబాద్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ చంద్రయ్యతో పాటు కమిఇషన్ ప్రతినిధులు పాల్గొని అగ్ని ప్రమాద ఘటనకు సంబంధిం చిన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఎక్స్‌గ్రేషియా : మంత్రి తలసాని

మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ రూబీ హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెల్లిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోం శాఖ మంత్రి మహమూద్ అలీలు తెలిపారు. ఈ నెల 12 సోమవారి రాత్రి జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 8 మంది మృతి చెందారు. 10 మంది తీవ్రంగా గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ లోపమా,ఎలక్ట్రిక్ వాహ నాల బ్యాటరీ లోపమా వంటి వివిధ అంశాలపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలు పాల్గొన్నారు.

బంధువుగా వచ్చి చోరీ

దొంగతనానికి పాల్పడిన అల్లుడి అరెస్ట్

దొంగతనం చేసిన నగదు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి రక్షితమూర్తి, ఎసిపి నరేష్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : చుట్టం చూపుగా ఇంటికి ఇచ్చిన ఒక వ్యక్తి కుటుంబ సభ్యుల కళ్లుగప్పి దొంగతనం చేసి తప్పించుకుని తిరుగుతుండగా మేడిపల్లి పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. మంగళవారం మల్కాజిగిరి ఎసిపి కార్యాలయంలో డిసిపి రక్షితమూర్తి, ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవర్ధనగిరి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బాలు చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీలో నివసించే ఎపిలోని ప్రకాశం జిల్లాకు మర్టూర్ మండలం, ఇసుకదిర్శి గ్రామానికి చెందిన అచ్చి వెంకటేశ్వర్‌రావు (27) వృత్తి రీత్యా సివిల్ కాంట్రాక్టర్. అయితే బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి నగరంలో ఉంటున్నట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో అతని బందువుల నుంచి డబ్బులు దొంగతనం చేయాలని పథకం పన్నాడు. ఇదే క్రమంలో ఎన్ఐఎన్ కాలనీలో నివసించే సమీప బందువు శ్రీనివాస్ ఇంటికి వచ్చాడు. ఇంట్లో ప్లాట్ కొనుగోలు కోసం ఉంచుకున్న డబ్బులు గమనించాడు. కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉంటూ ఇంట్లో అన్ని చూసుకున్నాడు. ఈనెల 2వ తేదిన శ్రీనివాస్ ఇంట్లో అల్మారాలో ఉన్న రూ.12లక్షల నగదు చోరీ చేసుకుని పరారైనట్లు తెలిపారు. దీంతో శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు విచారణ చేయగా చోరీ విషయం వెల్లడైనట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.11లక్షల 18వేల నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఈటెలను సభనుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

తార్నాక, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ఎమ్మెల్యే ఇటల రాజేందర్‌ను సభనుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని ఓ.యూ జేఏసీ, బిజెపి నాయకులు సురేష్ యాదవ్ ఆరోపించారు. ఇటెల రాజేందర్‌ను సభనుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఓ.యూలో సురేష్ యాదవ్ ఆద్వర్యంలో సీఎం దిష్టి బొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఏడాదిగా ఇటలపై టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తూనే ఉందన్నారు. ఇటల గెలిచినప్పడి నుంచి అసెంబ్లికి రాకుండా అడ్డుకునే ఉంటున్నారని చెప్పారు. ఈ విషయాలనన్నింటిని ప్రజలు చూస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరిశం, మహేష్, శ్రవణ్, సుధాకర్, రాము, చందుతో పాటు పలువురు పాల్గొన్నారు.

1.15 కిలోల గంజాయి స్వాధీనం.

పేట్‌బషీరాబాద్,సెప్టెంబర్13 ప్రభాతవార్త: గుట్టు చప్పుడు కాకుండా ఎండు గంజా యిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళ వారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. విశ్వ సనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారి వినయ్ భాస్కర్ ఆదేశాలతో డీటీఎఫ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లోని ఓ ఇంటిలో దాడులు నిర్వహించగా ఎండు గంజాయిని విక్రయిస్తున్న నెల్లికుదురు కళ్యాణ్(22), నెల్లికుదురు నితిన్(20), కె.తరుణ్(20)లను అదుపులోకి తీసుకొని వారి నుంచి 1.150కిలోగ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఎండు గంజాయిని తక్కువ ధరకు విక్రయించి అధిక లాభాలకు బయట వ్యక్తులకు అమ్ముతున్నట్లు డీటీఎఫ్ సీఐ సహదేవులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితులను ఎస్‌హెచ్ఓ బాలా నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ మధవయ్య, సంజయ్, శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: గద్దర్

మహేష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న గద్దర్

సైఫాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: కేంద్ర ప్రభు త్వం నూతనంగా నిర్మించిన పార్ల మెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రజా గాయకుడు గద్దర్ డిమాండ్ చేశారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిం చడంలో పూర్తి సహకారం అం దించాలని ఆయన మంగళవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గద్దర్ మాట్లా డుతూ చట్టాలను తయారు చేస్తే పార్లమెంట్ భవనానికి రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పేరును పెట్టాలని ఇందుకోసం రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులు కేంద్రంపై వత్తిడీ చేసి తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం

దుండిగల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మతిస్థిమితం సరిగాలేని ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన గణపతిచిన్నవాడ(70) గత ఆరు నెలల క్రితం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం పరిధి కైసర్‌నగర్‌లో నివాసం ఉంటున్న తన కుమారుడు అప్పన్న దగ్గరకు వచ్చి ఉంటున్నాడు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండేవాడు. అయితే ఈనెల 10న గణపతి నిమజ్జనాన్ని పురస్కరించుకొని స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదానం వద్దకు వెళ్ళిన గణపతిచిన్నవాడ తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు తెలిసిన చోట్ల వెతికిన ఫలితం లేకుండా పోవడంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మానం చేసిన సిఎంకు కృతజ్ఞతలు

హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని తెలంగాణ బిసి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ చాలా ఉన్నత భావాలతో అణిచివేతకు గురైన జాతుల గురించి తపించిపోయారని, రాజ్యాంగ రచనలో ఆయన భాగస్వామ్యం కాకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, అసెంబ్లీలో తీర్మానం చేయకపోయిన పార్లమెంట్‌లో తీర్మానం అమోదంతో రాష్ట్రాల విభజనను అమోదించవచ్చునని స్పష్టంగా చెప్పిన వ్యక్తి అంబేద్కర్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పించి, శ్రమజీవులైన బిసిలకు రిజర్వేషన్‌లు ఉండాలని, అలాగే హక్కులు, అధికారాలు కూడా ఉండాలని రాజ్యాంగంలో అర్టికల్ 340ని పొందుపరిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అలాంటి వ్యక్తి పేరున నూతన పార్లమెంట్ భవనం ఉండాలని కెసిఆర్ నిర్ణయించినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

భగత్‌సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలి

హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ 115వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎఐవైఎఫ్ కార్యాలయంలో భగత్‌సింగ్ 115వ జయంతి వాల్‌పోస్టర్‌ను వారు అవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ముష్కరులను అంతమొందించిన అగ్రగణ్యులలో భగత్‌సింగ్ ప్రథముడని చెప్పారు. అలాంటి భగత్‌సింగ్ ఆశయాలను, స్ఫూర్తిని దేశ యువతకు తెలియజేయకుండా నేటి పాలకులు కుయుక్తులు చేస్తున్నారని ఆరోపించారు. భగత్‌సింగ్ కలలు కన్న అవినీతి లేని నూతన సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేర్లకంటి శ్రీకాంత్, సత్యప్రసాద్, లక్ష్మణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఫైర్ సేఫ్టీ లేదని ముందే హెచ్చరించినా అధికారులు స్పందించలేదు
- జనతెలంగాణ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డె శ్యామ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అక్రమ కట్టడాలను విపరీతంగా ప్రోత్సహించడం వల్లే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడలేకపోతున్నామని జన తెలంగాణ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డెశ్యామ్ తెలిపారు. సోమవారం అగ్నిప్రమాదం జరిగిన భవనంతో పాటు వాటికి అనుకొని ఉన్న భవనాలకు ఎలాంటి ఫైర్ సేఫ్టి లేదని జీహెచ్ఎంసీ అధికారులకు ముందుగానే ఫిర్యాదు చేసినా పట్టించుకోవలేదని చెప్పారు. ఈ భవనాల గురించి ఇదే సంవత్సరం జనవరి 17న జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ అధికారులను హెచ్చరించడంతో పాటు ఆర్‌టీఐ చట్టంకింద వివరాలు కోరుతూ దరఖాస్తు కూడా చేశామన్నారు. కాని అధికారుల నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని పేర్కొన్నారు. అప్పుడే అధికారులు స్పందించి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగేది కాదని, ఇంతమంది ప్రాణాలు మంటలకు ఆహుతి అయ్యేవి కావన్నారు.

ఇంటిపన్ను ఫెనాల్టీపై రాయితీ కల్పించడం సంతోషకరం

మెహిదీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిపన్ను ఫెనాల్టీపై తొంబై శాతం రాయితీ కల్పించడం సంతోష కరమని టీఆర్ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు అన్నారు. జీహెచ్ఎంసీ 13 - సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మాతో కలిసి మంగళవారం కార్వాన్‌లో పర్యటించి ఇంటిపన్ను ఫెనాల్టీ రాయితీపై స్థానికులకు అవగాహన కల్పించడంతో పాటు మరికొందరితో ఇంటిపన్నును చెల్లించారు. ఈ సందర్భంగా పట్లూరి రఘు మాట్లాడుతూ...ప్రజలందరు ఇంటిపన్నును సక్రమంగా చెల్లించాలన్నారు. కరోనా కారణంగా నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ - 2022 వరకు ఉన్నటువంటి గడువును మార్చి - 2023 వరకు పొడిగించాలని డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మాను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదావకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మల్లేష్, శివకుమార్ స్థానికులు ఉన్నారు.

ఇంటిపన్ను చెల్లిస్తున్న స్థానికులు

సివిల్‌సప్లై సంచాలకులు అనిల్‌కుమార్‌ను కలిసిన టిఎన్‌జిఓ ప్రతినిధులు

గన్‌ఫౌండ్రి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : తెలంగాణ నాన్‌గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం ముజీబ్‌హుస్సేనీ, కార్యదర్శి విక్రమ్‌కుమార్‌లు ఫౌరసరఫరాలశాఖ సంచాలకులు అనిల్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఫౌరసరఫరాలశాఖ నెలకొన్న సమస్యలపై గురించి కూలంకుషంగా చర్చించారు. సర్వీస్ రూల్స్, అమలుపర్చడం, ఉద్యోగుల ప్రమోషన్లు, కారుణ్యనియామకాల విషయాలల్లో ఎదురవుతున్న ఇబ్బందులను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాకుండా దేవాదాయశాఖ ఉద్యోగుల ప్రమోషన్ల గురించి వివరించారు. డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తాము సంఘం తరపున ఫౌరసరఫరాలశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకు ఉద్యోగుల మస్యలను పరిష్కరించేందుకు కృషి చేసేందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ యూనిట్ అధ్యక్షులు రజ్వీ, కోశాధికారి నంద్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌ను కలిసిన ఎం.రాజేందర్, ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ, విక్రమ్‌లు

లైసెన్సీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
అబ్కారీ కార్యాలయం ముందు బార్‌అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ అసోసియేషన్‌ల సమస్యలను తక్షనమే పరిష్కరించాలంటూ ఆబ్కారీ భవన్ ముందు అసోసియేషన్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈమేరకు మంగళవారం పదిజిల్లాల నుంచి వచ్చిన నాయకులు సౌంపల్లిలోని కార్యాలయం వద్ద ఎద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ సర్ఫరాజ్ ఆహ్మద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దామోదర్‌గౌడ్, ఎం.జైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా సంబంధిత అధికారులకు, మంత్రులకు విన్నవించుకున్నప్పటికీ పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2బి బార్ లైసెన్సీ ఫీజులను 6వాయిదాల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కోటాను 5విడతల నుంచి 8విడుతలుగా ఇచ్చే విధంగా పరిమితిని పెంచాలన్నారు. అలాగే టర్నోవర్ టాక్స్‌ను 13.6శాతం నుంచి 10శాతానికి తగ్గించాలని కోరారు. అలాగే సమయాన్ని రాత్రి 1గంటలవరకు పొడిగించాలని 5సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ముఖ్యంగా బార్లు ,రెస్టారెంట్లు కరోనా తర్వాత తీవ్రమైన నష్టాల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ సలహాదారుడు బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్‌గుప్త, ఈలక్ష్మీనారాయణ, సాయిరాజ్‌గౌడ్, పద్మయ్య, పల్లె నర్సింగరావు, ఎం.శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న లైసెన్సీలు

పొన్నం సత్తయ్య జీవితం ఆదర్శప్రాయం

రవీంద్రభారతి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : పొన్నం సత్తయ్య తన పిల్లల్ని చాలా ఉన్నత విలువలతో, ఎంతో క్రమశిక్షణతో పెంచడమే కాకుండా వారిలో సామాజిక స్పృహను, సేవాగుణాన్ని పెంపొందింపజేశారని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంలు అన్నారు. సత్తయ్య పేరుమీద ఒక ట్రస్టును ఏర్పాటుచేసి అవార్డులు అందించినందుకు పొన్నం సోదరులను వారు ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్ర భారతి 2వ అంతస్తులోని ప్రివ్యూ థియేటర్‌లో భూమి పుత్రుడు పొన్నం సత్తయ్య 12వ వర్ధంతిని పురస్కరించుకొని పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాహిత్య, కళారంగాలలో విశేష కృషిచేసినందుకుగాను సాహిత్య విభాగంలో ప్రముఖకవి డా. నాళేశ్వరం శంకరంకు, కళాకారుల విభాగంలో ప్రముఖ ఒగ్గుకళాకారుడు ఒగ్గు ధర్మయ్యలకు పొన్నం సత్తయ్య జీవనసాఫల్య పురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 25వేల రూపాయల నగదు బహుమతిని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, బుర్రా వెంకటేశంలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకుడు దిలీప్‌రెడ్డి, పొన్నం సత్తయ్య భార్య మల్లమ్మ, చారిటబుల్ ట్రస్టు సభ్యులు పొన్నం అశోక్, రవిచంద్ర, ప్రభాకర్, కవి రచయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాల స్వీకర్తలు నాళేశ్వరంశంకరం, ఒగ్గుధర్మయ్యలతో జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్

పరిషత్తు పరిణతవాణి ప్రసంగాలు స్ఫూర్తిదాయకం
- డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి

నాంపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న ప్రఖ్యాత సాహితీమూర్తుల పరిణతవాణి ప్రసంగాలు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటూ వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తాయని శాంతా బయోటెక్నిక్స్ అధినేత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో నేటి నుండి 20వ వరకు వారం రోజులపాటు జరుగుతున్న 65ఏళ్ల ప్రాయందాటిన ప్రఖ్యాత కవి పండితులు, ప్రముఖ ల స్వీయసాహిత్య జీవిత విశేషాలను ఆవిష్కరింపజేసే ఉపన్యాస ప రంపర పరిణతవాణి ప్రసంగాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాదరెడ్డి అపజయమనేది జీవితానికి పాఠం నేర్పుతుందని, ఆ దశలో ఎదురైన అవమానాలు, ఆందోళనలు, బాంధవులు, సైంధవుల గురించి ప్ర సంగాల్లో వివరిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో 1993లో డా. సి.నారాయణరెడ్డి పరిషత్తు అధ్యక్షులుగా ఉండగా ఈ పరిణతవాణి ప్రసంగాల పరంపరను ప్రారంభించారని, ఇవి విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా ఉపకరిస్తాయని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం పరిణతవాణి 101వ ప్రసంగం కావిస్తూ మాతామహులు కందుకూరి రామభద్రరావు, పితామహులు వెంకట పార్వతీశ్వర కవులలో ఒకరైన ఓలేటి పార్వతీశం తండ్రి కవి శశాంకల స్ఫూర్తి తమలో ఉందన్నారు. ఆకాణవాణి, దూరదర్శన్‌లు తనలోని ప్రతిభను వెలికితీశాయని, తెలుగు సాహిత్యం, కళాసంస్కృతులు, ప్రతిభామూర్తుల ప్రజ్ఞావిశేషాలకు దృశ్య శ్రవ్య మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృత ప్రాచుర్యం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గేయ కవితలు, విమర్శా వ్యాసాలు పుస్తకాలుగా ప్రచురించానని, నామ విజ్ఞానంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించిందని వివరించారు. ముందుగా సభకు పరిషత్తు కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతం పలికారు. రేపు రెండవరోజు ఉదయం 11గంటలకు ప్రముఖ విద్యాంసుడు ఆచార్య వేటూరి ఆనందమూర్తి పరిణితవాణి 102వ ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డా. ఓలేటి పార్వతీశంను శివారెడ్డి, ప్రసాదరెడ్డి, చెన్నయ్యలు ఘనంగా సత్కరించారు.

పార్వతీశంను సత్కరిస్తున్న ప్రసాదరెడ్డి, శివారెడ్డి, చెన్నయ్యలు

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా కేంద్రమే నిర్వహిస్తోంది

చిక్కడపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఇక్కడి ప్రజలకు ఎంతో గర్వంగా ఉందని రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డా క్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ విమోచన ఇనోత్సవాలకు సంబంధించి ఆహ్వానపత్రికలను డాక్టర్ లక్ష్మణ్‌కు గాంధీనగర్ డివిజన్‌కు చెందిన నేతలు అందించారు. బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, నాయకులు సురేశ్, ఆనంద్‌రావు, ఆకుల అభిషేక్ పాల్గొన్నారు. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో జరిగే ఈ వేడుకలను 17న సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని వివరించారు. నిజామ్ పాలనలో ఉన్న తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని ఫలితంగా ఆపరేషన్ పోలో ముగిసిందని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని అర్ధనగ్న ప్రదర్శన

సైఫాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది లంబాడీ గిరిజనులు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ట్రైబల్ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములునాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఆనేక మంది గిరిజనులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌నాయక్ మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు రిజర్వేషన్‌లు కేటాయించకపోవడం దారుణమన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్‌లు లేకపోవడం వల్ల విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్‌కు బంజారా భవన్ ప్రారంభోత్సవంపై ఉన్న శ్రద్ధ గిరిజనుల రిజర్వేషన్‌ల పెంపుపైన లేదని ఆరోపించారు. ఈ నెల 17వ తేదీలోగా రిజర్వేషన్‌లు ప్రకటించకపోతే ఆరోజున ప్రారంభించే బంజారా భవన్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో సురేష్‌నాయక్, శేషురాంనాయక్, సంధ్యాబాయి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

బీసీ వెల్ఫేర్ కళాశాల వసతి గృహం తనిఖీ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : సీతాఫల్‌మండి డివిజన్ ఉప్పరి బస్తీలో ఉన్న బీసీ వెల్ఫేర్ కళాశాల వసతి గృహాన్ని డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన వసతులు ఉన్నాయా... ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా ని ఆరా తీశారు. గదులు, వంటగది, స్నానపు గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పట్ల విద్యార్థులను అడిగారు. వార్షాకాలంలో ఆరోగ్య సమస్యలు రాకుండా సంబంధిత మండల ప్రభుత్వ డాక్టర్‌లతో ఆరోగ్య పరీక్షలు చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు అలసత్యం ప్రదవర్శించకుండా తగు చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారికి ఆదేశించారు.

వసతి గృహాన్ని పరిశీలిస్తున్న సామలహేమ

నేడు పాతబస్తీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చార్మినార్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 14వ తేదీ బుధవారం ఉదయం 11 నుంచి 12 గంటలు వరకు కందికల్‌గేట్, గాజీమిల్లత్ కాలనీ, తాళ్లకుంట ప్రాంతాలలో 2 నుంచి 4 వరకు గుడికాదవాఖానా, నవాబ్‌సాహెబ్ కుంట, తీటలకుంట, అచ్చిరెడ్డినగర్ బస్తీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. మిశ్రీగంజ్, చిరాగ్ అలీ నా లా, ఫత్తెదర్వాజరోడ్డు, మొయిన్‌పుర, కెఎంఖాన్, కుమ్మరివాడి, గాజిబం డ, షంషేర్‌గంజ్, గోశాల, అలీనగర్, హమాల్‌వాడి, అలియాబాద్. ఫూల్‌బాగ్ బస్తీలలో శుక్రవారం 11 నుంచి 2 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ అష్జల్ బాబా వెల్లడించారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
- జంపనప్రతాప్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డులోని బాపూజీ నగర్, చిన్నతోకట్ట, పెద్దతోకట్ట, జయనగర్, ఏడుగుళ్లు, సంజీవయ్య నగర్ పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిషిన వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తులకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతూ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ మంగళవారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ అజిత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 1వ వార్డులో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని సిఈఓ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా ఉర్సుఉత్సవాలు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లిలోని దర్గా సోమవారం రాత్రి జరిగిన ఉర్సు ఉత్సావాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్‌లు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రతినిధులు అస్మత్ హుస్సెన్, సయ్యద్ అక్తర్, షకీబ్, అజామ్, షిరాజ్, మౌలా, చౌకత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్ధనలు చేస్తున్న జంపనప్రతాప్, క్రిషాంక్

సుల్తాన్‌బజార్ సిఐ పల్లెపద్మకు మెమెంటో అందజేత

అష్జల్‌గంజ్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్తమ సేవలు అందించిన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పల్లెపద్మతోపాటు ఎస్ఐలకు మెమెంటోలను అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డంగంగాధర్ యాదవ్‌ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ నాయకులు గడ్డంశ్రీనివాస్ యాదవ్, స్వామివివేకనంద యూత్ అధ్యక్షులు సతీష్‌గౌడ్, కార్యదర్శి అశోక్‌గుప్త, జాయింట్ కార్యదర్శి సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

సిఐ పల్లెపద్మకు మెమెంటో అందచేస్తున్న మాజీ గ్రంథాయల చైర్మన్ గడ్డంశ్రీనివాస్‌యాదవ్

పార్లమెంట్ నూతన భవనానికి బి.ఆర్.అంబేద్కర్ పేరుపెట్టాలి

బేగంబజార్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : పార్లమెంట్ నూతన భవనానికి భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం.కెసిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం పట్ల జాతీయ మాలల ఐక్యవేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవులసుధీర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కోఠిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంపట్ల కృతజ్ఞులు తెలిపారు. అదే విధంగా సిఎం ఇచ్చిన హామి మేరకు నగరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 విగ్రహానికి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ పాతబస్తీలో 16న తిరంగా యాత్ర బైక్ ర్యాలీ
- ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

చార్మినార్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : హైదరాబాద్ పాతనగరంలో ఈ నెల 16వ తేదీన తిరంగా యాత్ర ర్యాలీని ఎంఐఎం పార్టీ నిర్వహించనున్నదని పార్టీ అధ్యక్షులు, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. పార్టీ కార్యాల యంలో మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 17వ తేదీని జాతీయ సమగ్రత దినోత్సవాన్ని జరపాలని డిమాండ్ చేస్తూ ఎంఐఎం కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌లకు పార్టీ తరుపున లేఖలు రాసామని తెలిపారు. హైదరాబాద్ పాతనగరంలో సెప్టెంబరు 16వ తేదీన తిరంగా యాత్రను నిర్వహించనున్నామని, శుక్రవారం మధ్యాహ్నం బహదూర్‌పుర శివారులోని చారిత్రక మీరాలం ఈద్గా నుంచి తిరంగా యాత్ర బైక్ ర్యాలీ ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగి తీగలకుంటకు చేరుకుంటుందని ఆయన తెలియజేశారు. తీగలకుంటలో తిరంగా యాత్ర బైక్ ర్యాలీ ముగుస్తుందని అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.

వైద్యవృత్తి పవిత్రమైంది

చిక్కడపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త : వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని తెలంగాణ మానవహక్కుల కమిషన్ జస్టిస్ జి.చంద్రయ్య అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ససనకోట అవులప్పకు జీవన సాఫల్యపురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం భారత స్వాంత్ర్య వజ్రోత్సవాల ను పురస్కరించుకుని నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అవులప్పను సత్కరించారు. యాక్ట్‌నౌ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రయ్య హాజరు కాగా కార్యక్రమంలో విశ్రాంత హైకోర్టు న్యాయమూరులు జస్టిస్ ఎ.రాజశేఖరరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్‌మిశ్రా, శాస్త్రవేత్త రావు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవ వేడుకలను విజయంతం చేయాలి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ తలపెట్టిన 4వ విడత సంగ్రామ యాత్రలో భాగంగా ఈ నెల 15,16 తేదీల్లో కంటోన్మెంట్ నియో జకవర్గంలో చేపట్టను న్న కార్యక్రమాన్ని విజయంతం చేస్తామని, ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమో చన దినోత్సవ వేడుకలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.జె.రామకృష్ణ తెలిపారు. మంగళవారం పరేడ్

ఘటన స్థలాన్ని సందర్శించిన హోంమంత్రి, ఎమ్మెల్యే

సికింద్రాబాద్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని సందర్శిస్తున్న హోం మంత్రి మహమూద్ అలీ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని మనోహర్ థియేటర్ ఎదురుగా ఉన్న ఎలక్ట్రిక్ వాహన షోరూమ్ పైన ఉన్న నలుగు అంతస్థుల రూబీ ప్రైడ్ లగ్జరీ హోటల్‌లో ఈ నెల 12 సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 8 మంది మృతి చెందగా, 15 మంది ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. బారీ అగ్ని ప్రమాదంలో దట్టమైన పొగ, వ్యాపించి ఊపిరాడక ఇతర రాష్ట్రాలకు చెందిన 8 మంది మృతి చెందారు. 15 మంది చికిత్స పొందుతన్నారు. మృతి చెందిన వారిలో విజయవాడకు చెందిన అల్లాడి హరిశ్‌కుమార్, న్యూ ఢిల్లీకి చెందిన వీరేందర్ కుమార్, చెన్నైయ్‌కి చెందిన సీతారామన్‌గా పోలీసులు గుర్తించారు. ఘోర అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్, ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి, అగ్ని మాపక సేవలు, విపత్తు స్పందనల శాఖ అడిషనల్ డిజి సంజయ్ జైన్‌లు సోమవారి అర్ధరాత్రి వరకు ప్రమాద స్థలాన్ని పర్యవేక్షించారు. దట్టమైన పొగ వ్యాపించి స్పృహ కోల్పోయి లాడ్జీలో పడి ఉన్న క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. షెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌లో రూబీ ఎలక్ట్రిక్ వాహనాల షోరూమ్ కొనసాగుతుండగా, మిగిలిన నలుగు అంతస్థుల్లో లాడ్జీ కొనసాగుతుంది. ఘోర అగ్ని ప్రమాదం విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల బ్యాటరీల లోపంతో ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రూబీ లాడ్జీలో 23 గదులు ఉండగా వాటిలో 25 మంది పర్యాటకులు ఉన్నట్లు సమాచారం.

విమోచన దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఆహ్వాన కార్డును ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 ప్రభా తవార్త: తెలంగాణ వియోచన దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చా రు. విమోచన దినోత్సవ వేడుకలకు సంబందించి రూపొందించి ఏర్పాటు చేసిన ఆహ్వాన కార్డులను మంగళవారం మంత్రి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వ ఆద్వ ర్యంలో జరిగే విమోచన దినోత్సవ వేడు కకు మేధావులు, వైద్యులు, ప్రొఫెసర్స్‌లకు, నాయకులకు ఆహ్వానం కార్డులను అందజేసి ప్రత్యేకంగా వారికి స్వాగతం పలుకాలని సూచించారు. అదేవిదంగా 17న జరిగే జెండా ఆవిష్కరణలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్.గౌతమ్‌రావు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గీతామూర్తి, రాష్ట్ర నాయకులు అట్లూరి రామకృష్ణ, దీపక్‌రెడ్డి, దీపక్ రెడ్డి, కోషాది కారి సూర్యప్రకాశ్ సింగ్, అజయ్, ఓబీసీ నాయకులు కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధపాలనను ప్రజలు గుర్తిస్తున్నారు

మాజీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ బిజేపి నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్న శివకుమార్ తదితరులు

చందానగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధపాలనను ప్రజలు నిశ్చితంగా చూశారని, ఇక టిఆర్ఎస్‌ను ఇంటికి పారద్రోలడమే మిగిలిందని మాజీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ బిజేపి నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం.శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు ఎం.రవికుమార్ యాదవ్, ఎల్లేశ్‌ల ఆద్వర్యంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిజెపి తీర్ త్రం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్‌లో పార్టీ పటిష్టతకు అందరితో మమేకమై పనిచేస్తానని తెలిపారు. ప్రజలనుంచి నేరుగా సమస్యలను అడిగి తెలిసుకుని, వాటి పరిష్కారానికి నాయకుల సహాయంతో కృషి చేస్తానని తెలిపారు. టిఆర్ఎస్ అసమర్ధ, అవినీతి పాలనను రూపుమాపినప్పుడు ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దనార్జనే ద్యేయ ంగా పనిచేసిన టిఆర్ఎస్ నాయకులకు ప్రజా సమస్యలు పట్టవని మండిపడ్డారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడంతోపాటు శేరిలింగంపల్లిలో సైతం బిజెపి జెండాను ఎగురవేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో కరెంటు కరెంటు బిలులమోత, పన్నులమోత, అవినీతి రోత తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ధర్మాన్ని రక్షించేది సాంస్కృతికశక్తి : కె.వి.రమణాచారి

పురస్కార స్వీకర్తలతో రమణాచారి, బుద్ధప్రసాద్, భారతి, వెంకట్, వెంకటరెడ్డి, విజయలక్ష్మి, స్వామి తదితర అతిథులు

రవీంద్రభారతి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : దేశాన్ని రక్షించేది సైనికశక్తి, కానీ దేశాన్ని ధర్మాన్ని రక్షించేది సాంస్కృతికశక్తి జీవిఎస్., సుశీలసుబ్ర హ్మణ్యం ల ఈ సాంస్కృతిక బంధం ఎన్నో మంచి పుణ్యకార్య్ క మాలకు చేయడానికి పురి గొలుపుతుందన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఒక కుటుంబంలోని తాతయ్య, అమ్మమ్మలను స్మరించుకోవడం, వారి పేరున పురస్కారాలు అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని, నేటితరానికి మార్గదర్శనమని కార్యక్రమ నిర్వాహకులను కొనియాడుతూ ఇలాంటి యజ్ఞతుల్యమైన కార్యక్రమాల ద్వారా భారతావని మరింతగా పులకరిస్తుందని స్పష్టం చేశారు. సుప్రసిద్ధ సాహితీవేత్త, కవి, పండితుడు, విమర్శకుడు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గాను, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష డుగా పనిచేసిన ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం సంస్మరణార్థం నెలకొల్పిన జి.వి.ఎస్. సాహితీ పురస్కారం, ఆయన అర్ధాంగి సుశీలా సుబ్రహ్మణ్యం పేర నెలకొల్పిన సుశీలాసుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాలను ఆచార్య జివిఎస్.సుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి ధ్రువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు. మండలి బుద్ధప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి గౌరవ అతిథులు డా. ముక్తేవి భారతి, వెంకట్ చంగపల్లి, డా. కె.లక్ష్మీప్రసాద్, ఆచార్య కె.వెంకటరెడ్డి, డి.విజయలక్ష్మి, యు.స్వామి, వారణాసి సౌమ్య తదితరులతో కలిసి జి.వి.సుబ్ర హ్మణ్యం 4వ సాహితీ పురస్కా రాన్ని ప్రసిద్ధ పండితుడు, ఓయు పూర్వ ఉపన్యాసకుడు ఆచార్య వేటూరి ఆనందమూర్తి, సుశీలాసుబ్రహ్మణ్యం 3వ సారస్వత పురస్కారాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు ఉపన్యాసకురాలు ఆచార్య మలయవాసినిలను మెమెంటో, పట్టువస్త్రాలు, దుశ్శాలువాలతో ఘనం సత్కరించి పురస్కారాలతోపాటు సంస్థ తరఫున ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదును ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షోపన్యాసంలో ఆచార్య జీ.వి.సుబ్రహ్మణ్యం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సాహిత్యంతో ఉన్న అనుబంధాన్ని వివరిం చారు. డా. గంగిశెట్టి లక్ష్మీనారాయణ సభానిర్వహణ కావించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

(క్ర.సం.1) ప్రకటన నంబర్: టెండర్ సం.08,11,21,26,27,29,31,33/DUB/GHMC/2022, తేది: 12.09.2022. పని పేరు: GHMC కూకట్‌పల్లి జోన్‌లో కాలనీలలో చెట్లు పెంచడానికి, రెండు వరుసల మధ్య త్రోవలో, పొదలుగా, రోడ్ల ప్రక్కన వగైరా ప్లాంటేషన్‌లకు బాక్స్ టెండర్లు కోరబడుతున్నవి. (క్లస్టర్ వారీ సర్కిల్స్‌లో 23-సర్కిల్ (01 క్లస్టర్) 24-కూకట్‌పల్లి (01 క్లస్టర్) మరియు 25-కుత్బుల్లాపూర్ (06 క్లస్టర్‌లు) (15,000 సం. చెట్లు + 15,000 సం. పొదలు ఒక్కొక్క క్లస్టర్‌లో) మొత్తం 08 సం.పనులు. దరఖాస్తుదారులను క్లస్టర్ వారీగా SHGs/NGO/RWA నుండి మరియు ఇతరుల నుండి కోరుతున్నారు. (1 దరఖాస్తుదారుడు 1 క్లస్టర్‌కు మాత్రమే అర్హుడు) ఒక్కొక్క క్లస్టర్‌కు అంచనా విలువ: రూ.30,31,800/-, దరఖాస్తు డౌన్‌లోడ్ తేది, సమయం: తేది: 13.09.2022 మ.01.00 గం. నుండి 15.09.2022 సా.04.00 గం. వరకు. జోనల్ కమిషనర్, కూకట్‌పల్లి జోన్, చిత్తారమ్మ గుడి ప్రక్కన, మూసాపేట కార్యాలయం, 1వ అంతస్తు, డిప్యూటీ డైరెక్టర్ అర్బన్ బయోడైవర్సిటీ వద్ద. టెండర్ షెడ్యూల్ ధర: GHMC కమిషనర్ పేరిట రూ.100/- డిడి. దరఖాస్తులు దాఖలుకు చివరి తేదీ, సమయం: పైన పేర్కొన్న విధంగా. దరఖాస్తుల దాఖలుకు స్థలం: జోనల్ కమిషనర్, మూసాపేట (చిరునామా పైన పేర్కొనబడినది) లేదా 2) డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, మూసాపేట, 3) డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, కూకట్‌పల్లి సర్కిల్, 4) డిప్యూటీ కమిషనర్ కార్యాలయం కుత్బుల్లాపూర్ సర్కిల్ GHMC, అధికారి పేరు చిరునామా: డిప్యూటీ డైరెక్టర్ అర్బన్ బయోడైవర్సిటీ GHMC, కూకట్‌పల్లి జోన్, జోనల్ కమిషనర్ కార్యాలయం, మూసాపేట (చిరునామా పైన పేర్కొనబడినది) సెల్ నం. 7207923113, సర్కిల్ మేనేజర్ సెల్ నం.1) 9704456428.

సం/- జోనల్ కమిషనర్, కూకట్‌పల్లి జోన్ GHMC

DIPR.No.6707-PP/CL/Advt/1/2022-23, తేది: 13.09.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

(క్ర.సం.1) నిట్ సం.ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన: 39-40/EE(EVDM) GHMC/2022-23, తేది: 12.09.2022, పని పేరు:/ఉత్పత్తులు: 2022-23 సంవత్సరానికి డైరెక్టరేట్ EV & DM GHMC కార్యాలయానికి స్టేషనరీ ఐటమ్‌ల సేకరణ. 2) GHMC, ఫతుల్లాగూడ, DRF శిక్షణా కేంద్రం వద్ద ప్రస్తుత కట్టడాలకు మరమ్మతులు మరియు దక్షిణం వైపు షెడ్ నిర్మాణం. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ, సమయం: రెండు పనులకు ప్రారంభ తేది: 13.09.2022 మ.12.00 గం. నుండి. చివరి తేదీ, సమయం: మొదటి పనికి 16.09.2022 మ.12.00 గం., రెండవ పని బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 20.09.2022 మ.12.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం (EVDM) GHMC, 6వ అంతస్తు, బుద్ధ భవన్, హైదరాబాద్. ఫోన్ నం.040-29880769.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (EV & DM) GHMC

DIPR.No.6726-PP/CL/Advt/1/2022-23, తేది: 13.09.2022

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

వీఆర్ఏ జేఏసీ నాయకులు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం తమకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం వేలాదిమంది వీఆర్ఏలు పెద్ద ఎత్తున ఇందిరాపార్కు చౌరస్తాకు చేరుకుని ఛలో అసెంబ్లీ పేరుతో పరుగులు తీశారు. అక్కడే ఉన్న పోలీసులు వీఆర్ఏలను అడ్డుకుందామని ప్రయత్నించినప్పటికీ వారిని ఆపలేక పోవటంతో వారంతా ట్యాంక్‌బండ్‌పై నున్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. గత అసెంబ్లీ సమావేశాలలో పే స్కేల్ ప్రకారం జీతాలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారంటూ వీఆర్ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అన్ని మతాల వారిని ప్రోత్సహించడం అభినందనీయం : మర్రి రాజశేఖర్‌రెడ్డి

బోయిన్‌పల్లి దర్గా ఉర్సు ఉత్సవాల్లో ప్రార్థనలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: తెలంగాణలో అన్ని మతాల వారిని, అన్ని పండగలను ప్రోత్ సహిస్తున్న ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కిందని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డిలు తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి, కడక్‌పురా దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో వారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాల్లో అన్ని వర్గాల వారు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా శంషద్, హరీఫ్, అసీన్,షమీర్, రియాజ్, రిజ్వాన్, ఇబ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై పాదయాత్ర

వినాయకనగర్ బస్తీలో పాదయాత్ర చేస్తున్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకుని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రహ్మత్‌నగర్ ఎస్‌పిఆర్‌హిల్స్‌లోని వినాయకనగర్‌లో బస్తీ అధ్యక్షులు సింగారి శ్రీనువాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారమయ్యేలా కృషిచేస్తామన్నారు.

నేడు కిస్మత్‌పూర్‌లో బస్తీ దవాఖానా ప్రారంభించనున్న ఎమ్మెల్యే

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో ఈ రోజు ఉదయం 10.గంటలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా "బస్తీ దవాఖానా" ప్రారంభమవుతుందని టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ తెలిపారు. కిస్మత్‌పూర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించే ఈ బస్తీ దవాఖానాలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగానే ఇస్తారని వివరించారు. నిరుపేదలకు మెరుగైన వైద్యంను అందించేందుకు ఈ బస్తీ దవాఖానాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ దవాఖాన సేవలను పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సురేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పోరేటర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిది

ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, పన్నాల దేవేందర్‌రెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంలా మారి ఎంతో మందికి మేలుకల్గుతుందని ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడి, మల్లాపూర్ డివిజన్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌కు చెందిన నలుగురి లబ్దిదారులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి స్థానిక కార్పోరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యులు పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజక వర్గంనుంచి ఎంతో మందికి అందజేసి వారిని ఆదుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ అధ్యక్షుడు పళ్ల కిరణ్ కుమార్‌రెడ్డి, ముత్యం రెడ్డి, పొన్నాల మహేందర్, రాఘవ చారి, శ్రీలం ప్రవీణ్, గరిగకె సుధాకర్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

టిఆర్ఎస్ నేత గొట్టిముక్కల

లబ్ధిదారులకు చెక్కున పంపిణీ చేస్తున్న గొట్టిముక్కల

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరంగా మారిందని కూకట్‌పల్లికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ హరిజన బస్తీకి చెందిన జి.సుశీల సనత్‌నగర్‌లోని నీలిమ హాస్పిటల్‌లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుంది. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధికి టిఆర్ఎస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ద్వారా దరఖాస్తు చేసుకోగా 41000రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కును గొట్టిముక్కల వేంకటేశ్వరరావు చేతలు మీదుగా కెపిహెచ్‌బి మెయిన్‌రోడ్డలో గల కూకట్‌పల్లి తెరాస పార్టీ కార్యాలయంలో జి.సుశీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన మాట్లాడుతూ పేదల పెన్నిధిగా ముఖ్యమంత్రి కెసిఆర్ సిఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తూ పరోక్షంగా ఆదుకుంటున్నారని తెలిపారు.

17న పీరంచెరువులో మెగా శానిటేషన్ డ్రైవ్

బండ్లగూడ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఈ నెల 17వ తేదీన మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో బండ్లగూడ జాగీర్ బెనిఫిక్ కార్పోరేషన్ అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ మెగా శానిటేషన్ డ్రైవ్‌లో కార్పోరేషన్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు అందరూ భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని మేయర్ మహేందర్‌గౌడ్ సూచించారు.

వేంకటేశ్వరనగర్ 35బ్లాక్ వద్ద ఘనంగా నిమజ్జనోత్సవం

లడ్డూను కైవసం చేసుకున్న మధు సాగర్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర నగర్ 35బ్లాక్ వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. అంతకుముందు జరిగిన లడ్డూ వేలం పాటలో పలువురు పాల్గొన్నారు. వేంకటేశ్వరనగర్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొమ్ముల మధుసాగర్ రెండు లక్షల ఇరవైవేలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు. అలాగే గల్లాను కే.లక్ష్మణ్ ఆరవై వేల రూపాయలకి పాడి కైవసం చేసుకున్నాడు.

నిత్యావసర ధరలపై బండి సంజయ్‌ని నిలదీస్తాం

టిపిసిసి అధికార ప్రతినిధి సత్యంశ్రీరంగం

మీడియాతో మాట్లాడుతున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్న బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పాలని డా.సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. మంగళవారం బండి సంజయ్ కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4వ విడుత ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ కూకట్‌పల్లి ప్రాంత ప్రజలు బండి సంజయ్‌ని నమ్మరని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు 410 రూపాయలు సిలెండర్ ధర వుంటే, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1105 రూపాయలు అయ్యిందని కాబట్టి 1105 రూపాయలు ఎందుకయ్యిందని ప్రజలందరూ బండి సంజయ్ మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు నిలదీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్రోల్ ధర 71రూపాయలు, డీజిల్ ధర 56 రూపాయలు ఉంటే ఇప్పుడు పెట్రోల్ ధర 110 రూపాయలు, డీజీల్ ధర 90 రూపాయలు అయ్యిందని గుర్తు చేశారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: చెట్ల కొమ్మలను తొలగించుటకై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏతః పత్రికా ప్రటకనలతో తెలిపారు. 33/11కేవీ అలీఫ్ సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా టెన్నిస్ కోర్ట్ ప్రాంతం, పాత హెరిటేజ్ ఆఫీస్, తిరుమల ఫర్నీచర్ ప్రాంతం, ఎస్‌బీఐ బ్యాంకు, గ్రామపంచాయతీ, 60ఫీట్ల రోడ్డు,చర్చి తదితర ప్రాంతాలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అదే విధంగా 11కేవీ ప్రగతినగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఏనుగు బొమ్మల చౌరస్తా,ప్రగతి విద్యాలయం, అపురూపకాలనీ, డాలర్‌హిల్స్, శ్రీకృష్ణ గార్డెన్, ఎన్‌టీఆర్ పార్కు, మూడు కోతుల బొమ్మ చౌరస్తా తదితర ప్రాంతాలకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదని కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

రైల్వే అండర్ పాస్ ప్రతిపాదన నిర్మాణ పనుల కోసం కార్పొరేటర్ పరిశీలన

యూసుస్ నగర్ వద్ద రైల్వే అండర్ పాస్ ప్రతి పాదన కోసం పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : యూసుఫ్‌నగర్ వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణం కోసం కార్పోరేటర్ సబీహా గౌసుద్దీన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండటం వలన స్థానికంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. గాయత్రినగర్ వివేకానందనగర్ ప్రాంత వాసులు బ్రిడ్జి దాటి అవతలకు వెళ్ళాలంటే నిత్యం ఏదో ఒక ప్రమాదానికి గురవుతున్నారు. అది దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సౌకర్యంగా ఉండేలా త్వరగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, ఏయి రంజిత్, డిఈ జాకీర్, కోఆర్డినేటర్ వీరారెడ్డి, యోగిరాజు స్వామి, కాశీనాథ్ చారి, సయ్యద్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

బజరంగ్ వినాయక భక్త బృందం వద్ద 2,75,000 పలికిన లడ్డూ ధర

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి పాత గ్రామం వద్ద బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద లడ్డూ పాట ఒక లక్ష డెభైఐదు వేల రూపాయలకు పలికింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లికి చెందిన గుండాల అవినాష్ అలియాస్ చిన్న లడ్డు వేలం పాటలో పాల్గొని రెండు లక్షల డెభైఐదు వేల రూపాయలకు

ఆకట్టుకున్న సంగీత కార్యక్రమాలు

కళాకారిణులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అతిథులు

సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: నృత్యకళ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని ఇండియన్ నావి కమాండర్ ఓరుగంటి రామచంద్రమూర్తి అన్నారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డాన్స్, లక్ష్మినగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కార్యక్రమం అందరిని ఆలరించింది. ప్రముఖ సంగీత కళాకారిణులు వాణిశ్రీమర్తి, రామసీతలు సాంప్రదాయ కర్ణాటక సంగీతంతో అందరిని అలరించారు. కీర్తిక భరతనాట్యం సభికులను మంత్రముగ్ధులను చేసింది. అంతకు ముందు శారత పద్మనాభం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ భారతీయ సంగీత నృత్య సాంప్రదాయాలు నేడు ప్రపంచవ్యాప్తమయ్యాయని అన్నారు. వైఎస్ఆర్ మూర్తి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెన్నేటి వెంకటచలపతి, సుబ్రమణ్యశాస్త్రి, జ్యోతిశేఖర్, రమ్య, గీతిక, శేషగిరిరావు, ప్రసాదరావు, రామానుజరావు, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత : దడువై రాధాకృష్ణ

ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రంలో రుద్ర పూజ నిర్వహిస్తున్న దృశ్యం

మలక్‌పేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎబిసిప్రతినిధులు దడువై రాధా కృష్ణ, వాణిబాల పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రంలో దినేష్ కాశికర్‌జీ రుద్రపూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధికోసం పూజా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. వైదిక ధర్మ సంస్థాన్ ప్రతినిధులు మణినాయుడు, కళాభాస్కర్, దడువై శిల్పల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈనెల 16న హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

హయత్‌నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రమంలో ఈనెల 16న హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉపాధి కార్యాలయాధికారి జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, బైజూస్,టెలిపర్మామెన్స్, విజయ డయాగ్నోస్టిక్స్, క్యూ-కానెక్విట్, విటెకిస్, 24/7, ఐకెఎస్ హెల్త్‌కేర్ వంటి కంపెనీలలో దాదాపు 2000లకు పైగా ఖాళీలున్నాయని, 18-30సంవత్సరాల వయసుకలిగి 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హతలున్న వారు 16న ఉదయం 10.30 గంటల నుంచి జరిగే ఎంపిక ప్రక్రియకు నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారి అర్హతలను బట్టి 14 వేల నుండి 30 వేల రూపాయల వరకు వేతనముంటుందని వివరించారు. అభ్యర్థులు హైదరాబాద్‌లోనే పనిచేయాల్సి ఉంటుందని, పూర్తి వివరాలకు 90638 58341, 90005 39559 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసాపత్రాలు

సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం, కుత్బుల్లాపూర్ మండల ప్రాథమిక పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సీతారాం, సుజాతలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి పలు కార్యక్రమాలు

మలక్‌పేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మలక్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో రంగోళీకార్యక్రమాలను నిర్వహించడంతోపాటు తెలంగాణ విమోచన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరిచి పూలమాలలు వేయడం జరుగుతుందని, 14వ తేదీన నియోజకవర్గంలో బిజెవైఎం ఆధ్వర్యంలో జాతీయ జెండా ధరించి బైక్ ర్యాలీ, 15న మహిళా మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంనుండి పరేడ్ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ, 16న కాచిగూడ షోషఉల్లాఖాన్ సమాధి వద్ద శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 17వ తేదీన బూత్ కేంద్రాల వద్ద బూత్ లెవల్ కమిటీలచే హైదరాబాద్ విమోచన దివాస్ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేయడం జరుగతుందని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు కట్ ఆఫ్ మార్కులు తగ్గించాలి : బద్దూరి

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలో ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు కూడా కట్ ఆఫ్ మార్క్స్ తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు కట్ ఆఫ్ మార్క్స్ తగ్గిస్తామని ప్రకటన చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అదే విధంగా ఆర్థికంగా వెనుకబడిన వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు కూడా కట్ ఆఫ్ మార్క్స్ 25శాతం తగ్గించి విద్యార్థులకు కూడా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అదేవిధంగా టిఎస్ఎల్ పిఆర్‌బి బోర్డ్ చైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు.

కుంట్లూర్‌లో కోలాహలంగా గణేష్ నిమజ్జనం

హయత్‌నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామం గణేష్‌నగర్ కాలనీ(24 వార్డు)లో ఏర్పాటుచేసిన గణనాథుడి నిమజ్జనం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూని కందాడవెంకట్‌రెడ్డి రూ.2.52 లక్షలకు పాడి సొంతం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులు గణనాథుడిని ఊరేగించి నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కందాడి అనుపమసుప్రసేనారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలాపూర్ ఎమ్మార్వో జనార్ధన్‌రావుకు సన్మానం

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: బాలాపూర్ మండల తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జనార్ధన్‌రావును రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలాపూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు టేకుల శశిధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్‌ముదిరాజ్ తదితరులు ఎమ్మార్వోను శాలువాతో సన్మానించి బొకేలను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇ.సురేష్, కృష్ణాగౌడ్, హర్షవర్ధన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : పిట్టా

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : సెప్టెంబర్17 ముమ్మాటికి విమోచన దినమే అని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నిజాం పాలన నుండి విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేతృత్వంలో ప్రారంభించిన రోజు సందర్భంగా ఆర్‌కెపురం డివిజన్ బిజెపి కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి, కొత్తపేట బిజెఆర్ భవన్ వద్ద ఉన్న

వల్లభాయ్‌పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

చాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాలవేసి బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్లను ఎదురించి పోరాడిన వీరనారి చాకలి అయిలమ్మ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేతృత్వంలో నిజాం సర్కార్ భారత సైన్యానికి లొంగిపోయి సెప్టెంబరు 17న తెలంగాణ రాష్ట్రానికి విమోచన కలిగించారని గుర్తు చేశారు. విమోచన పొంది 75 సంవత్సరాలు అయినా సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 17న కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవం నిర్వహిస్తుందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంత రాములుయాదవ్, చిలుకూరు శ్రీనివాస్, శ్రీశైలం, రమేష్‌గౌడ్, కొర్లపల్లీ స్వామి, సతిష్‌నేత, లింగస్వామి పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో... నిజాం మెడలు వంచి హైదరాబాద్‌కు విముక్తిని కల్పించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందని సరూర్‌నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సిద్దు ముదిరాజ్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో వల్లభాయ్ పటేల్, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సబ్యురాలు ఝాన్సీ, ఎర్రన్న, త్రివేణి, ప్రేమ్ యాదవ్, పూలే సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

విద్యార్థుల లక్ష్యాలను నిర్దేశించుకొని కలలు సాకారం చేసుకోవాలి: జ్యోతి తురాగ

విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న డిపిఎస్ ప్రిన్సిపాల్ జ్యోతి తురాగ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని తమ కలలను సాకారం చేసుకోవాలని నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి తురాగ పిలుపునిచ్చారు. బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 2021-22 విద్యా సంవత్సరంలో టెన్త్ పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్ళిన విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ వేడుకలను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హై స్కూల్‌లో మాదిరిగానే కళాశాలల్లోకూడా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ స్కూల్ తరపున జ్ఞాపికలను అందజేశారు.

మంత్రి కేటిఆర్‌తో బండారి లక్ష్మారెడ్డి బేటి

మంత్రి కేటిఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : రాష్ట్ర మున్సిపల్,ఐటిశాఖ మంత్రి కేటిఆర్‌తో మంగళవారం టిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రిని కలిసి ఉప్పల్ నియోజకవర్గం సమస్యలు చర్చించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్‌శేఖర్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 4 వ విడత ప్రజా సంగ్రామ పాదయాత్రలో బియన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్న దృశ్యం. (ప్రభాతవార్త, వనస్థలిపురం)

హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

చింతా ప్రభాకర్‌ను సన్మానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి, సాయిజన్ శేఖర్

నాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను టీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, బట్టి వెంకటయ్య, సిహెచ్ మల్లేశం తధితరులు ప్రభాకర్‌కు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి, పన్నాల తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హబ్సిగూడలో క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పలువురికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పథకం అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉషారాణికి రూ.42వేలు, బిక్షపతికి రూ.24వేలు, ఇర్పాన్‌కు రూ.23వేలు, సునందకు రూ.20వేలు చెక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, కృష్ణారెడ్డి, తిప్పని సంపత్, మహేందర్, మైఖల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ చిన్న చెరువులో వ్యర్థాల తొలగింపు

రామంతాపూర్ చిన్నచెరువులో వ్యర్థాలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

రామంతాపూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : రామంతాపూర్ చిన్న చెరువులో వ్యర్థాలపై వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి చెరువులో గుర్రపు డెక్క, చెత్తాచెదారం, వ్యర్థాలు తొలగించారు. గత కొద్ది రోజులుగా చెరువులో స్థానికులు చెత్తాచెదారం వేయడంతోపాటు, వినాయక చవితి సందర్భంగా పూజా సామాగ్రి, ఇతర వస్తువులు వేస్తున్నారు. దీనిపై వార్త దినపత్రికలో కథనాలు రావడంతో అధికారులు స్పందించి వెంటనే మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటుచేసి చెత్త వ్యర్థాలు తొలగించారు. చెరువు వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని, చెరువులో వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకం: పురుషోత్తం

వారోత్సవాల్లో ప్రసంగిస్తున్న ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పురుషోత్తం

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులపాత్ర చారిత్రాత్మకమని ఎంసిపిఐ-యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం అన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలకు పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటం వల్లే చాలా మంది పేదలకు భూములు దక్కాయని గుర్తు చేశారు. అప్పట్లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ చరిత్రను ప్రజలకు తెలపడానికి నేడు వారోత్సవాలు జరుపుకుంటున్నామని వివరించారు. నేటికీ కామ్రేడ్లు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఝాన్సీ, ఎఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బి.సుజాత, విద్యార్థి సంఘం నాయకుడు బి.భాను ప్రసాద్‌లతో పాటు జె.కృష్ణ, ఎం.అరుణ, జె.జగదాంబ, రాణి, నాగేంద్రమ్మ, సిహెచ్ రాజు, ప్రశాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలు ప్రారంభం

వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న పెండ్యాల నర్సింహ తదితరులు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: సైనిక చర్య ద్వారా నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలను కాపాడిన నాటి దేశ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సెప్టెంబర్ 13 నుండి 17వ వరకు రోజూవారి కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆధిష్టానం సూచించిన నేపథ్యంలో మీర్‌పేట్ అధ్యక్షుడు, కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి, నాయకులు సూల ప్రభాకర్, కోడూరు సోమేశ్వర్, ఆర్.యాదగిరియాదవ్, బెల్లంకొండ నాగరాజు, బచ్చనమోని నర్సింహాయాదవ్, తిరుపతిరెడ్డి, విక్కీ సాగర్, రమేష్, కాశీరాం, శ్యామ్, రఘు, జెడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఎస్ఆర్ కాలేజీలో కొత్త కోర్సులపై శిక్షణా తరగతులు ప్రారంభం

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: నాదర్‌గుల్‌లోని ప్రముఖ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన కంప్యూటర్ సైన్స్ నూతన కోర్సులపై అధ్యాపకులకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. కాలేజీకి సంబంధించిన సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగదులు 17వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కనకదుర్గ, సిఎస్ఇ హెచ్ఓడి, కాలేజీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ ప్రసన్న కుమార్, ప్రొఫెసర్ అఖిల్ ఖరే లు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ కొత్త కోర్సులకు సంబంధించి నిష్ణాతులు, అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల కొరత దేశ వ్యాప్తంగా ఉందనీ ఇటువంటి పరిస్థితుల్లో ఎంవిఎస్ఆర్ కాలేజీలో శిక్షణా తరగతులను నిర్వహించడం కాలేజీకి గర్వకారణమని అన్నారు. ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎంవిఎస్ఆర్‌తోపాటు వివిధ ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన 60మంది లెక్చరర్లకు శిక్షణా తరగతులుంటాయని, లెక్చరర్లు ఈ శిక్షణా తరగతులపై అవగాహన పొంది తమ కళాశాలల్లో విద్యాబోధన చేయాలని సూచించారు.

అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఏర్పాటు : చైర్‌పర్సన్ స్వప్న

సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న తదితరులు

హయత్‌నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. మున్సిపాలిటీ పరిధి 23వవార్డు సాయినగర్ కాలనీలో సాయిబాబా ఆలయ సమీపంలో ఏర్పాటుచేయనున్న సీసీరోడ్డు పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అనంతరం సీసీరోడ్లు, వీధిదీపాల వంటి వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సమస్యల తీవ్రతను బట్టి నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి విజేందర్‌రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడాలి.. డాక్టర్ ఆషారాణి..

నాట్య ప్రదర్శన చేస్తున్న వైద్యులు..

కుషాయిగూడ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడే ప్రయత్నం చేయాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఆషారాణిపేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మైత్రి ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ప్రముఖ గైనకాలజీ వైద్యులు కూచపూడి,భరతనాట్యం కళాకోవిదులు డాక్టర్ ఆషారాణి, డాక్టర్ ఉషారాణి బృందం అద్భుతమైన నృత్య ప్రదర్శనను అందించారు. కళా ప్రదర్శన తో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేబీ ప్రియ, కాలనీ నాయకులు మేకల నవీన్ నాయుడు, స్వరూప్ రెడ్డి, బాల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎంటమాలజి సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ

సేఫ్టీ కిట్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌కు చెందిన ఎంటమాలజి సిబ్బందికి మంగళవారం కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంటమాలజి సిబ్బంది విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, నాలాలు శుభ్రం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 లక్షలకు పలికిన గణేష్ లడ్డూ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని నవ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి చేతిలోని లడ్డూ వేలంలో రూ.1.60 లక్షలు పలికింది. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ యెల్చల రామ్మోహన్‌రెడ్డి 1.60 లక్షలకు పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కందాడి శ్రీరాంరెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి, యెల్చల దయాకర్‌రెడ్డి, యెలకొండ శ్రీధర్‌రెడ్డి, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫారాల పంపిణి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ కమలానగర్ కాలనీలోనున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక 39వ డివిజన్ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్ విద్యార్థులకు యూనిఫారాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి సబితారెడ్డి ఆశీస్సులతో పాఠశాల అభివృద్ధికి, వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్మాష్టర్ మహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింటూ కుటుంబానికి పరమేశ్వర్‌రెడ్డి పరామర్శ

ఉప్పల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : గణేష్ నిమజ్జనానికి వెళ్లి కృష్ణా నదిలో పడి మృతి చెందిన కృష్ణయాదవ్ అలియాస్ చింటూ కుటుంబ సభ్యులను ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. బీచ్‌పల్లి వద్ద కృష్ణానదిలో గణేష్ నిమజ్జనానికి వెళ్లి హబ్సి